క్లుప్తంగా

'పోషణ్ అభియాన్'కు సహకరించాలి



నిజామాబాద్‌అర్బన్: పోషణ్ అభియాన్ కార్యక్రమం సక్రమంగా జరగలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సహకరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పోషణ్ అభియాన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా చేపడితే గర్భిణులు, బాలింతలు, పిల్లల పోషణ స్థాయి మెరుగుపడుతుందని అన్నారు. అంగన్‌వాడీలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో డిస్ట్రిక్ట్ న్యూట్రీషన్ కమిటీ సభ్యులు, సీడీపీవోలు, సూపరింటెండెంట్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులపై స్పందించాలి



సుభాష్‌నగర్: విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక దృష్టికి తెచ్చిన సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని సీజీఆర్‌ఎఫ్–2 చైర్‌పర్సన్ ఎరుకల నారాయణ సూచించారు. నగరంలోని సుభాష్ నగర్‌లో ఉన్న డీ–9 సెక్షన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వినియోగదారుల ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజాగౌడ్, ఏడీఈ ప్రసాద్‌రెడ్డి, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగుతున్న పోటీలు



నిజామాబాద్‌నాగారం: జిల్లా స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోంది. శుక్రవారం టేబుల్ టెన్నిస్, జూడో, పలు పోటీలు నిర్వహించిన క్రీడల కార్యదర్శి ముత్తెన్న తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. శనివారం ముగింపు కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

రాత పరీక్ష లేకుండా చూడాలి

నిజామాబాద్‌నాగారం: కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు (ఏఎన్‌ఎం) రాత పరీక్ష లేకుండా సర్వీసులను రెగ్యులరైజ్‌చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎంలకు చేపట్టే రాత పరీక్షల హాల్ టికెట్లను శుక్రవారం ధర్నాచౌక్‌లో దహనం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, గంగా జమున, ప్రమీల, విక్టోరియా, సావిత్రి, సుమలత, పద్మ, విజయలక్ష్మి, సంతోషి పాల్గొన్నారు.

మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్‌తో ఒప్పందం



నిజామాబాద్ అర్బన్: గిరిరాజ్ డిగ్రీ కళాశాల, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ శుక్రవారం ఒప్పందం చేసుకున్నాయి. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు కళాశాలలోని విద్యార్థులకు జీవన నైపుణ్యాలు పెంపొందించడం పోటీ పరీక్షలకు తగిన శిక్షణ ఇవ్వడం తదనంతరం ఉద్యోగమేళా నిర్వహిస్తారు. ఒప్పందం ప్రకారం కళాశాల విద్యార్థులకు ఈ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. కళాశాలలోని టాస్క్ అనుబంధంగా ఒప్పందం జరిగింది. రెండేళ్ల పాటు ఈ ఒప్పందం కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఇరువురు ఒప్పంద పత్రాలు సమర్పించుకున్నారు

ఆర్థికసాయం అందజేత



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన తలారి ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో పడకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయనతో పాటు పదో తరగతి తోటి మిత్రులు రూ. 64,500 ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా మృతుడు ప్రసాద్ కుమార్తె అక్షరకు ఐదో తరగతి వరకు ఉచితంగా విద్యను అందించేందుకు ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ సుమలత అశోక్‌లు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో డీలర్ రమేశ్, గంగాధర్, సుమలత, రమేశ్, బాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నగరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తనిఖీ

- క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన ప్రత్యేకాధికారులు
- బిల్ కలెక్టర్లకు పలు సూచనలు



కోటగల్లీలో..



చంద్రశేఖర్ కాలనీలో సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారులు

నిజామాబాద్ సిటీ: జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా ప్రత్యేకాధికారులు పరిశీలించారు. నగరంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రత్యేక అధికారులను నియమించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు డివిజన్లలో జరుగుతున్న సర్వేను ప్రత్యేకాధికారులు సత్యనారాయణ, శంకరయ్య బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారి చిదుర రమేశ్‌తో కలిసి తనిఖీలు చేశారు. నగరంలోని చంద్రశేఖర్ కాలనీ, కోటగల్లీ, చంద్రశేఖర్ కాలనీ, దుబ్బలో బిల్ కలెక్టర్లు మొబైల్‌లో సర్వే వివరాలు సేకరిస్తున్నారు. మొబైల్ యాప్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. అనుమానాలను నివృత్తి చేశారు. తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులతో ప్రత్యేకాధికారులు మాట్లాడారు. మొబైల్ యాప్ సర్వేలో సర్వర్ జామ్ సమస్యను పరిష్కరించడంతో సర్వే యథావిధిగా సాగుతోందని సిటీ టౌన్ ప్లానింగ్ అధికారి చిదుర రమేశ్ తెలిపారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తాం

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



కలెక్టర్‌ను సన్మానిస్తున్న పెన్షనర్లు

నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో కమిటీ కలిసింది. డిసెంబర్ 17 పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం ప్రతినిధులు కలెక్టర్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. నాయకులు హమీదుద్దీన్, ఈవీఎల్ నారాయణ ప్రసాద్, జీవన్ రావు, లక్ష్మీనారాయణ, బాబాగౌడ్, రైసుద్దీన్, బాలస్వామి ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఏ, బీకాం, బీబీఏ, బీసీఏ, బీఎస్సీలో అడ్మిషన్ తీసుకొని డిటైన్ అయిన వారు రీఅడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. 2వ, 4వ , 6వ సెమిస్టర్ల రీ అడ్మిషన్ ద్వారా చేరాలన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

26న సీపీఐ శతజయంతి

నిజామాబాద్ సిటీ: సీపీఐ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పార్టీ జయంతిని విజయవంతం చేయాలని నగర కార్యదర్శి ఓమయ్య కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం కోసం సీపీఐ పార్టీని కాన్పూర్‌లో 1925లో స్థాపించారన్నారు. ఈ నెల 26న నగరంలోని అంబేడ్కర్ కాలనీలో ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణ ఉంటుందన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు హనుమాండ్లు, అనిల్, గంగాధర్, ఇమ్రాన్ అలీ, సాయన్న పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న డీసీపీ బసవరెడ్డి

నిజామాబాద్‌నాగారం : క్రీడల్లో గెలుపోటములు సహజమని అడిషనల్ డీసీపీ బసవరెడ్డి అన్నారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ పేరిట ఈ నెల 3 నుంచి 20 వరకు స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న పోటీలు శుక్రవారం ముగిశాయి. కార్యక్రమానికి డీసీపీ బసవరెడ్డి, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు నచ్చిన క్రీడలో సాధన చేయాలని డీసీపీ అన్నారు. జిల్లా నుంచి ఉన్నతంగా ఎదిగేలా క్రికెట్‌లో రాణించాలని గడుగు గంగాధర్ అన్నారు. అనంతరం విజేత జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు దయాకర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రత్నాకర్, టోర్నీ ఆర్గనైజర్ శ్రీనివాస్‌గౌడ్, ఎర్రం గంగాధర్, ఖుద్దుస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



సభ్యులకు చెక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ: మహిళలు ఆర్థిక స్వావలంభన కోసం ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తోందని, మహిళా సమాఖ్య సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ రాజేందర్ సూచించారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలో మహిళా సమాఖ్య గ్రూపులకు లోన్లు మంజూరు చేశారు. సంబంధిత చెక్కులను వారికి అందించారు. ఇందిరా మహిళా శక్తి కింత లలితాంబ మహిళా సంఘానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్, గాజులపేట బ్రాంచి నుంచి ఇందిరా మహిళా శక్తి కింద రూ.11.35 లక్షల చెక్కులను అందజేశారు. గ్రూప్ సభ్యులు కలిసి స్నాక్స్, స్వీట్ యూనిట్ ద్వారా ఆర్థిక స్వావలంబన కానున్నారు. మెప్మా ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని మహిళా సంఘాలకు బ్యాంక్‌రుణాలు మంజూరు చేసినట్లు కార్పొరేషన్ టీపీవో చిదుర రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో మాధురి లత, శోభారాణి, అరుణ్ కుమార్, అశోక్, సవిత, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నియామకపత్రాలు అందజేత



నిజామాబాద్ నాగారం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలోని ఆయుష్మాన్ విభాగంలో ఖాళీగా ఉన్న 13 పోస్టుల్లో నూతన నియామకాలు చేపట్టినట్లు డీఎంహెచ్‌వో రాజశ్రీ అందజేశారు. నూతనంగా ఎన్నికైన వారికి డీఎంహెచ్‌వో కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏవో చందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

ధర్పల్లి: మండలంలోని ఎస్‌బీ తండా, ధర్పల్లి, దమన్నపేట్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిర మ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవా రం పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావు లేకుండా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అధికారులు, సిబ్బంది ఉన్నారు.

సిర్పూర్ పాఠశాల పరిశీలన

మోపాల్: మండలంలోని సిర్పూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ఎంఈవో గేమ్‌సింగ్ శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అమలు చేయాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం సత్యనారాయణ, నాగమణి, ఉపాధ్యాయులు రాము, వసంత, అక్బర్ భాష తదితరులు ఉన్నారు.

తెలంగాణ భావజాలంపై రేవంత్ దాడి

నిజామాబాద్ అర్బన్ : తెలంగాణ రాష్ట్రం సాధించి, పదేళ్ల ప్రగతిఫలాలు ప్రజలకు అందించిన కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కుట్ర కేసులకు రేవంత్ రెడ్డి పునూకుంటున్నారని భారతీయ రాష్ట్ర సమితి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు దాదన్నగారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న బీఆర్‌ఎస్‌కు, కేటీఆర్‌కు కేసులు కొత్తేమి కాదన్నారు. కుట్రకేసులను లీగల్‌గా ఎదుర్కొని చేదిస్తామని స్పష్టం చేశారు.

'ప్రేమ్‌లాల్'కు గురుబ్రహ్మ అవార్డు

మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రేమ్‌లాల్ శుక్రవారం గురుబ్రహ్మ అవార్డును అందుకున్నారు. సెయింట్ మదర్ థెరిసా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధులు ప్రేమ్‌లాల్‌కు పోస్టు ద్వారా అవార్డును అందజేశారు. అవార్డు అందుకోవడంపై ప్రేమ్‌లాల్ సంతోషం వ్యక్తం చేశారు. తోటి ఉపాధ్యాయులు, రచయితలు ఆయనకు అభినందనలు తెలిపారు.

మధ్యాహ్న భోజనాల తనిఖీ

ధర్పల్లి: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనాల తనిఖీలను నిరంతరం కొనసాగించనున్నట్లు తహసీల్దార్ మాలతి తెలిపారు. శుక్రవారం సీతాయిపేట్, గుడి తండాలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనాలను తనిఖీ చేశారు. భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

నిజామాబాద్‌అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 14 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం వినూత్నరీతిలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజు, భూపేందర్, గంగామణి, విజయ్, అప్సర్, రాణి, సుప్రజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మోపాల్: సీఎం కప్ జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీల్లో మంచిప్ప జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్, పీఈటీ దేవేందర్ తెలిపారు. ఈమేరకు విద్యార్థులు బి సోనియా, బి రోజా, డి స్రవంతి, బి గంగాధర్, బి ప్రవీణ్‌ను శుక్రవారం పాఠశాలలో ఎంఈవో గేమ్‌సింగ్ అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం బి సాయిలు, ఉపాధ్యాయులు పరమేశ్వర్, కరుణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని 33/11 కేవీ వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–3 ఏడీఈ పి వీరేశం శుక్రవారం పేర్కొన్నారు. వినాయక్‌నగర్, హనుమాన్ జంక్షన్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు, తుల్జాభవానీ, సా యికృపనగర్, ఐపీఎస్ స్కూల్ ఏరియా, గూడెం, యోగేశ్వర్ కాలనీ, ఇంద్రాణి స్కూల్, దత్తాత్రేయ ఆలయం, పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు.

సెల్ ఫోన్లు రికవరీ

ఖలీల్‌వాడి/ సిరికొండ: నగరంలోని ఒకటవ టౌన్ పీఎస్ పరిధిలో పోగొట్టుకున్న 22 ఫోన్ల ను రికవరీ చేసినట్లు ఎస్‌హెచ్‌వో రఘుపతి శుక్రవారం తెలిపారు. బాధితులు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. సిరికొండ మండలంలోని కొండూర్ గ్రామానికి చెందిన దశరథ్‌కు పోయిన సెల్ ఫోన్‌ను ఎస్సై ఎల్‌రామ్ అందజేశారు. బాధితడి ఫోన్ గత నెల లో పోవడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. సీ ఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్‌ను కనుగొని బాధితుడికి అందజేశారు.

భగవద్గీత అందజేత

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి వచ్చిన విజయవాడ కనకదుర్గ అమ్మవారి ప్రధాన అర్చకుడు మహీకిరణ్‌శర్మకు శుక్రవారం గీతా భవన్‌లో మంచాల జ్ఞానేందర్ భగవద్గీతను అందజేశారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాలు, హిందువుల ఐక్యతకు సంఘటితం కావాలని అన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



మహా పడిపూజలో ఎమ్మెల్యే కుటుంబీకులు



అయ్యప్ప స్వాములకు వడ్డన చేస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక్‌నగర్‌లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహాపడిపూజ అయ్యప్ప మాలదారులు, భక్తుల కోలాహలం మధ్య వైభవంగా జరిగింది. మణికంఠస్వామికి భారీ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో అయ్యప్ప మాలదారుల శరణగోషతో వినాయక్‌నగర్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పడిపూజ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి చేతులమీదుగా ధన్‌పాల్ వినయ్‌కుమార్‌స్వామి దంపతులతో మహాపడిపూజ, అభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో భాగంగా వ్యక్తి నడవడిక మానవ జీవన విధానం భక్తి మార్గంలో నడవడానికి అయ్యప్ప దీక్ష ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి మనిషి తన జీవితంలో అయ్యప్ప దీక్ష తీసుకోవడంతో మానవ జన్మ పరిపూర్ణం అవుతుందన్నారు. తమ కుటుంబం నుండి గత ఇరవై ఏళ్లుగా అయ్యప్ప దీక్ష తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అయ్యప్ప స్వాములు దీక్ష తీసుకున్న నాటి నుండి కఠినమైన నియమ నిష్టలతో దైవ ఆరాధనలో ఎలాగైతే ఉంటారో దీక్ష అనంతరం కూడా హిందూ ధర్మం రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, జిల్లా వాసులకు అన్నదానం(భిక్ష)ను ఎమ్మెల్యే వడ్డించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్‌కులచారి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు చీకటోల ప్రవీణ్, నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల వ్యవస్థాపకుడు నర్సింహచారి, నరాల సుధాకర్, బీజేపీ నాయకులతో పాటు మహిళా భక్తులు, అయ్యప్ప స్వామి దీక్షాపరులు, ప్రజలు పాల్గొన్నారు.

బల్దియాలో ఎట్టకేలకు కుటుంబ సర్వే

- 10 స్పెషల్ టీంలతో కుటుంబ సర్వే
- గాయత్రినగర్‌లో సర్వేచేసిన ఆర్పీలు
- హర్షం వ్యక్తం చేసిన గాయత్రినగర్ వాసులు

సాక్షి ఎఫెక్ట్..



గాయత్రి నగర్‌లో సర్వేచేస్తున్న ఎన్యుమరేటర్

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో మిగిలిపోయిన చోట్ల కుటుంబ సర్వే ను ఎన్యుమరేటర్లు వెంటనే చేపట్టారు. సాక్షి దినపత్రికలో 'మాకు లేదా కుటుంబ సర్వే'పేరుతో వచ్చిన కథనానికి బల్దియా కమిషనర్ ది లీప్‌కుమార్ వెంటనే స్పందించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు 10 మంది స్పెషల్ టీంలను గాయత్రినగర్‌కు పంపించారు. సూపర్‌వైజర్‌తో పాటు 10 మంది ఎన్యుమరేటర్లు గాయత్రినగర్, రోడ్డు నెంబర్ 1లో సర్వే చేపట్టారు. సుమారు 120 గృహాల సర్వేలను చేశారు. మిగిలిపోయిన గృహాలను శనివారం ఉదయం చేయనున్నట్లు ఎన్యుమరేటర్లు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ ఇప్పకాయల స్రవంతి భర్త కిశోర్ సర్వే జరగని ఇండ్లను దగ్గరుండి సర్వే చేయించారు. తమ సమ స్య పరిష్కారానికి కృషిచేసిన 'సాక్షి' దినపత్రికకు గాయత్రినగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వా నాయకులు



జక్రాన్‌పల్లిలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సభ్యులు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: అంబేడ్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని వర్ని చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు సుజాత, రజియా, రేఖ, శ్రీదేవి, పద్మ, యశోద, శిరీష, పలు కాలనీ వాసులు పాల్గొన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పాలని బీఎల్‌పీ అధ్యక్షుడు వెంకట్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మేకల రాజేందర్, దండు జ్యోతి, పద్మిని వాగ్మారే, రాధా బాయి, జిజాబాయి, ప్రకాశ్, దుర్గా పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో ఎస్సీ ఐక్య వేదిక నాయకులు కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. వెంటనే భారత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బహుజన నాయకులు వంశీ, సునీల్, బాబన్న, వసంత్‌రావు, వెంగళ్‌రావు, బండి చిరంజీవి, గోలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అవగాహన సదస్సు



నిజామాబాద్ నాగారం: తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు ధర్పల్లి చంద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ చలిమెల రాములు మాట్లాడుతూ.. రాష్ట్ర నాయకులతో పాటు లోకల్ నాయకులు గత ఏడాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు ఎలాంటి సహాయం అందించడం లేదన్నారు. ఈ విషయమై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు అందించినా స్పందన కరువైందన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుంటే జిల్లాల వారిగా నిరాహార దీక్షలు, సమ్మెలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాలేబు, కేశవులు, పరశురాములు, బండారి కల్లెడి గంగాధర్, బాబారావు షిండే పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,600	వెండి(కిలో)	91,000
22 క్యారెట్స్	72,520		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	25	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	50
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	35	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 బచ్చల మల్లి -10.20.4.20. 10.35
విడుదల పార్ట్-2(తెలుగు)-1.10
పుష్ప-2(తెలుగు)-7.00

స్క్రీన్-2 విడుదల పార్ట్-2(తెలుగు)-10.10.7.35
యుఐ(తెలుగు)-1.20.10.30
పుష్ప-2(తెలుగు)-4.00

స్క్రీన్-3 ముఫాసా(తెలుగు)3డీ-11.00. 5.00.7.35
పుష్ప-2(తెలుగు)-1.15 10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 పుష్ప-2(తెలుగు)-10.00.2.05.6.10
ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15

స్క్రీన్-2 ముఫాసా(3డీ తెలుగు)-10.10. 1.00.7.55
పుష్ప-2 (హిందీ)-3.50 10.45

స్క్రీన్-3 విడుదల పార్ట్-2(తెలుగు)-10.00
బచ్చల మల్లి(తెలుగు)-1.35.7.30. 10.30 - యుఐ(తెలుగు)-4.35

స్క్రీన్ -4 బచ్చల మల్లి(తెలుగు)-10.25
యుఐ(తెలుగు)-1.25. 7.55
విడుదల పార్ట్-2(తెలుగు)- 4.20.10.50

లలితామహల్ యుఐ(తెలుగు)-11.15 2.15
విడుదల పార్ట్-2(తెలుగు)-6.15.9.15

దేవి బచ్చల మల్లి తెలుగు)

నటరాజ్ విడుదల పార్ట్-2(తెలుగు)- 11.15.2.15
ముఫాసా(తెలుగు)- 6.15.9.15

విజయ్ పుష్ప-2 (తెలుగు)

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899